


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 8 డిసెంబర్ 2025 8 పేజీలు


## ప్రజల సంక్షేమంలో అలుపెరుగని అడ్లూరి




- వరుస ఓటములను గెలుపునకు బాటలుగా మార్చుకుని అవమానాలు ఎదుర్కొన్న చోటే చరిత్రను తిరగరాసి సామాన్య కార్యకర్త నుంచి మంత్రి స్థాయి వరకు ఎదిగిన అడ్లూరి
- ఎమ్మెల్యేగా గెలిచి విజయవంతంగా మూడో సంవత్సరంలోకి అడుగుడిన మంత్రి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వారు కాదు. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేదు వారి కుటుంబంలో వారసులు లేరు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చారు. స్వయంకృషితో రాజకీయాల్లో ఎదిగారు. కష్టాన్ని నమ్ముకున్నారు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అయినా గుండె నిబ్బరం చేసుకుని కృషి పట్టుదలతో ముందుకెళ్లారు. వరుసగా ఓటమి చెందినా ఎలాంటి నిరాశ చెందకుండా తన పని తాను చేసుకు పోయారు. అనేక అవమానాలు నిర్బంధాలు ఎదుర్కొన్నారు. వరుస ఓటములు విజయానికి బాటలు వేసుకున్నారు. గత పాలకులు అనేక విధాలుగా అవమానించినా నేర్పుతో ఓర్చుకున్నారు. నియోజకవర్గ ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా నిలిచారు. అవమానాలు ఎక్కడైతే ఎదుర్కొన్నారో అక్కడే తలెత్తుకొని అఖండ విజయం సాధించి చరిత్రను తిరగరాసారు. పట్టు వదలని విక్రమార్కుడిలా లక్ష్యాన్ని సాధించి రికార్డు సృష్టించారు. నాలుగు సార్లు పరాజయం పాలై ఐదోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయనను ధర్మపురి ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారు. ధర్మపురి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రిగా కొనసాగుతున్న అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజకీయ ప్రస్థానం ఇది. ధర్మపురి ఎమ్మెల్యేగా గెలిచి విజయవంతంగా మూడో సంవత్సరంలోకి అడుగుడిన సందర్భంగా ఎస్సీ ఎస్టీ సంక్షేమ మంత్రి లక్ష్మణ్ కుమార్ గురించి "సూర్య" స్పెషల్ స్టోరీ..



2లో



## పంతాలు.. పట్టింపులు

- తలలు పట్టుకుంటున్న పెద్దమనుషులు
- హీటెక్కిన గ్రామీణ రాజకీయం




**సూర్య, హుజూరాబాద్.**

ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గ్రామపంచా యతీ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు పంతాలు... పట్టింపులకు పోతుండడంతో గ్రామీణ ప్రాంతంలో రాజకీయం హీటెక్కింది.నామినేషన్ల గడువు పూర్తి కావడం పోటీలో ఉండే వ్యక్తులు ఎవరో తెలిసిపోవడంతో గ్రామాలలో ఎలాగైనా తాము గెలవాలనే ఆలోచనతో ఉన్న అభ్యర్థులు పంతాలకు పట్టింపులు పోయి డబ్బు విపరీతంగా ఖర్చు చేస్తూ ఇతరులను ఉపసంహరించుకోవాలని తమ పెద్దమనుషులకు చెపుతున్నారు. దీంతో ఆ గ్రామాల లో ఉండే పెద్ద మనుషులు పోటాపోటీగా ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేసిన వారిని బుజ్జగించడానికి ప్రయత్నిస్తున్నారు. కొంతమంది పెద్దమనుషుల మాట వింటున్నప్పటికీ మరికొంతమంది మాత్రం మీరేం చెప్పినా సరే నేను వినదల్చుకోను... పోటీ చేయడం ఖాయం... నేను గెలవకపోయినా పర్వాలేదు కానీ... ఎదుటి వ్యక్తి మాత్రం గెలువనీయను... గెలవ వద్దు అని మొండికేస్తున్నారు... దీంతో మధ్యవర్తిత్వం వహిస్తున్న పెద్దమనుషులు వారిని ఎలా నచ్చ చెప్పాలో పోటీలో నుండి ఎలా విరమింప చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు.

2లో

## హుజురాబాద్‌లో టాస్క్‌ఫోర్స్ అధికారుల దాడులు

- మాటువేసి పిడిఎస్ బియ్యం పట్టివేత
- 2 ఆటోలు సీజ్

**సూర్య, హుజురాబాద్**

పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా విక్రయిస్తున్నారన్న ఆరోపణల మేరకు హుజురాబాద్ పట్టణంలో ఈడి, టాస్క్ ఫోర్స్ అధికారులు దాడులు నిర్వహించారు. పిడిఎస్ బియ్యం అక్రమంగా (మిగతా 2లో)





## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
- ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమీక్ష



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు ర్యాండమైజేషన్ విధానంలో ఎన్నికల సిబ్బంది కేటాయింపు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధి కారి, కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఈ ప్రక్రియ నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి జిల్లా అధి కారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారీగా రాండమైజేషన్లో పోలింగ్ సిబ్బందిని(మిగతా 2లో)

# ప్రజల సంక్షేమంలో అలుపెరుగని అడ్లూరి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం కాదు రాజకీయ వారసులు ఎవరు లేరు అయినప్పటికీ స్వయంకృషితో రాజకీయాలకు వచ్చి మంత్రి స్థాయి వరకు ఎదిగారు. లక్ష్మణ్ కుమార్ మొదటి నుంచి ఆర్థికంగాను అంతంత మాత్రమే. అట్టడుగు వర్గాల దళిత మాదిగ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు.

## - రాజకీయ నేపథ్యం..

అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 1982 నుండి 85 వరకు గోదావరిఖని జూనియర్ కళాశాల ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడిగా రాజకీయ అరంగేట్రం చేశారు. కోల్ బెల్ట్ ప్రాంతంతో అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ది విడదీయలేని బంధం. ఆయన రాజకీయ ఎదుగుదలలో గోదావరిఖని కీలకంగా పనిచేసింది. 1986 నుండి 94 వరకు ఎన్ఎస్‌యూఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 1996 నుండి 2001 వరకు ఏపీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. 2006లో ధర్మారం (ఎస్సీ) రిజర్వుడ్ స్థానం నుంచి జడ్పీటీసీగా పోటీ చేసి గెలిచాడు. ఆయన 1999లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మేడారం నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడు.



అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 2010 నుండి 2012 వరకు కరీంనగర్ జడ్పీ ఛైర్మన్‌గా పని చేశాడు. ఆయన 2009లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో, 2010లో జరిగిన ఉప ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుండి పోటీ చేసి ఓడిపోయాడు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2014, 2018లో ధర్మపురి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయాడు. లక్ష్మణ్ కుమార్ 2013 నుండి 14 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పని చేశాడు. ఆ తరువాత జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నియమితుడై, 2023లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో ధర్మపురి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ తన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పై 22,039 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2023 డిసెంబర్ 9న శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశాడు. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను 2023 డిసెంబర్ 15న ప్రభుత్వ విప్‌గా ప్రభుత్వం నియమించింది. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ 2025 జూన్ ఎనిమిదో తేదీన మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. జూన్ 12న నల్గొండ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రిగా నియమితులయ్యారు. ఆయన జూన్ 21న సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

## - బీఆర్ఎస్ పాలకుల వైఫల్యాలను ఎండగట్టి..

నాటి అధికార బీఆర్ఎస్ పార్టీ ధర్మపురి నియోజకవర్గంలో ఏర్పాటు చేయనున్న ఇతనాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు అడ్డుకున్నారు. ఫ్యాక్టరీ నిర్మాణ పనులు నిలిచిపోవడానికి లక్ష్మణ్ కుమార్, చేసిన ప్రజా పోరాటాలలో ఒక మైలు రాయిగా నిలిచింది. ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక పోరాటంగా గుర్తింపు తీసుకొచ్చింది.
తప్పుడు కేసుల నమోదు, అర్ధరాత్రి అపరాత్రి ముందస్తు అరెస్టులు, గృహనిర్బంధాలు, వరుస ఓటములు, రాజకీయ ప్రత్యర్థుల హేళనలు, అవమానాలు, ఆర్థిక ఇబ్బందులు, నాటి ప్రతిపక్ష పార్టీల కీలక నాయకులు తమ పార్టీ లోకి రమ్మని ప్రలోభాలు, రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవుల ఆశలు కల్పించిన, కాంగ్రెస్ పార్టీని వీడని కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా గుర్తింపు పొందారు. బీఆర్ఎస్ నిర్బంధాలను ఎప్పటికప్పుడు ధైర్యంగా ఎండగడుతూ ముందుకు సాగి కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అండగా నిలిచారు.



## - ధర్మపురి అభివృద్ధి శ్వాస ధ్యాసగా..

ధర్మపురి ప్రజలు అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించడంతో లక్ష్మణ్ కుమార్ అదే స్ఫూర్తితో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నారు. ధర్మపురి అభివృద్ధి ధ్యాస శ్వాసగా పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయిస్తున్నారు. అదేవిధంగా 2027 లో ధర్మపురి క్షేత్రంలో జరిగే గోదావరి పుష్కరాలకు నరసింహస్వామి క్షేత్రాన్ని అద్భుతంగా తీర్చిదిద్దేందుకు నడుం బిగించారు. ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించారు. గోదావరి పుష్కరాలను కనివిని ఎనగరని రీతిలో నిర్వహించేందుకు ఇప్పటినుంచి ఒక ప్రణాళిక ద్వారా పనులు చేపడుతున్నారు. గోదావరి పుష్కరాలతో ధర్మపురి క్షేత్రానికి దేశంలోనే మంచి గుర్తింపు రానుంది. నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు స్పందిస్తూ ముందుకు వెళుతున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారు. తరచూ నియోజకవర్గంలో పర్యటిస్తూ ప్రజల సాధకబాధకాల్లో పాలుపంచుకుంటున్నారు. రైతు సంక్షేమానికి పాటుపడుతున్నారు. నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టుల నిర్మాణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తరచూ జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ అటు ధర్మపురి ఇటు జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు ఉండేలా ప్రణాళికలు రచిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నారు. అదేవిధంగా వివిధ ప్రాజెక్టు నిర్మాణాల్లో నిర్వాసితులైన వారి పక్షాన నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రజలు ఆపదలో ఉంటే వెంటనే స్పందించి సహాయం అందిస్తున్నారు. వైద్య పరంగా ఇప్పటికే అనేక మందికి లక్షలాది రూపాయల సహాయం అందించారు అందిస్తూనే ఉన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆపదలో ఉన్నట్టు తెలిస్తే వెంటనే కావలసిన సాయం అందజేస్తున్నారు. అదేవిధంగా విద్యాపరంగా ధర్మపురి నియోజకవర్గ మొదటి వరుసలో ఉంచేలా తన మార్కు చూపిస్తున్నారు.

## - తన శాఖ పై ప్రత్యేక మార్కు

మంత్రిగా బాధ్యతలు చేపట్టి ఆరు నెలలు తిరగకముందే తన శాఖపై పూర్తి పట్టు సాధించారు లక్ష్మణ్ కుమార్. ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ ద్వారా ఆ వర్గాలకు పూర్తిస్థాయిలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందేలా ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. అర్హులైన పేదవారికి ప్రభుత్వ పథకాలు అందేలా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఎస్సీ ఎస్టీ సంక్షేమ హాస్టల్లపై ప్రత్యేక దృష్టి పెట్టారు. తరచూ వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ వాటిని గాడిలో పెడుతున్నారు. అధికారులు సిబ్బందిలో జవాబు దారి తనం పెంచేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారు. పేద విద్యార్థులు చదువుకునే సంక్షేమ హాస్టల్లో మెరుగైన వసతులు కల్పిస్తూ విద్య రంగంలో మరింత రాణించేలా మంత్రి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. విద్యార్థులు విద్యుత్ తో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చూపుతున్నారు. వారు అన్ని రంగాల్లో ఆర్థికంగా అభివృద్ధి చెందేలా కృషి చేస్తారని ఆశిద్దాం.

# పంతాలు... పట్టింపులు

**సూర్య, హుజూరాబాద్.**

ఇప్పటివరకు ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో గ్రామపంచాయతీ ఎన్నికల లో పోటీ చేసే అభ్యర్థులు పంతాలు... పట్టింపులకు పోతుండడంతో గ్రామీణ ప్రాంతంలో రాజకీయం హీటెక్కింది. నామినేషన్ల గడువు పూర్తి కావడం పోటీలో ఉండే వ్యక్తులు ఎవరో తెలిసిపోవడంతో గ్రామాలలో ఎలాగైనా తాము గెలవాలనే ఆలోచనతో ఉన్న అభ్యర్థులు పంతాలకు పట్టింపులు పోయి డబ్బు విపరీతంగా ఖర్చు చేస్తూ ఇతరులను ఉపసంహరించుకోవాలని తమ పెద్దమనుషులకు చెపుతున్నారు. దీంతో ఆ గ్రామాల లో ఉండే పెద్ద మనుషులు పోటాపోటీగా ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేసిన వారిని బుజ్జగించడానికి ప్రయత్నిస్తున్నారు. కొంతమంది పెద్దమనుషుల మాట వింటున్నప్పటికీ మరికొంతమంది మాత్రం మీరేం చెప్పినా సరే నేను వినదల్చుకోను... పోటీ చేయడం ఖాయం... నేను గెలవకపోయినా పర్వాలేదు కానీ... ఎదుటి వ్యక్తి మాత్రం గెలువనీయను... గెలవ వద్దు అని మొండికేస్తున్నారు... దీంతో మధ్యవర్తిత్వం వహిస్తున్న పెద్దమనుషులు వారిని ఎలా నచ్చ చెప్పాలో పోటీలో నుండి ఎలా విరమింప చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నారు. పలు గ్రామాల్లో ఒకే సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు ఇద్దరు ముగ్గురు పోటీ పడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో అన్నదమ్ములు కూడా పోటీలో ఉంటున్నారు. ఒకే పార్టీకి చెందిన వ్యక్తులు సైతం ఇద్దరు ముగ్గురు పోటీలో ఉండడం వారు ఎంత చెప్పినా వినక పోతుండడంతో అగ్ర నాయకులు చేసేదేమీ లేక మీ చావు మీరు చావండి... ఎవరో ఒకరు గెలిచి వస్తారు అప్పుడు చూస్తాం అంటూ ముక్తా




ఇంపు ఇస్తున్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచి పదవికి 18 మంది పోటీ చేస్తుండగా మరికొన్ని గ్రామాల్లో ముగ్గురు నలుగురు చేస్తున్నారు. వార్డు సభ్యుల్లో కూడా పోటీ బాగా ఎక్కువైంది. హుజురాబాద్ మండలంలో కొన్ని గ్రామాల్లో మాత్రమే అతి తక్కువ పోటీ ఉంది. మిగతా గ్రామాల్లో అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్ వేసిన కాలం నుండే తమ వర్గం వారిని కాపాడుకోవడానికి విందులు, వినోదాలు ఇస్తున్నారు. సాయంత్రం అయ్యిందంటే గ్రామాలలో మద్యం విందులు జోరుగా నడుస్తున్నాయి. ఇదే సమయంలో సందడిలో సడే మియాగా చాలామంది ఇరువర్గాల వారి వద్దకు వెళ్లి నీకే నా మద్దతు అంటూ నమ్మ పలుకుతున్నారు. వచ్చిన వారిని కాదనలేక అభ్యర్థులు వారిని ఏదో రకంగా సంతోషపెట్టి పంపిస్తున్నారు. గ్రామాల్లో ఏ నలుగురు కలిసిన రాజకీయపు చర్చలే జరుగుతున్నాయి. వీటికి ముగింపు ఎన్నికల ఫలితాల తర్వాతే అని చెప్పవచ్చు.

## ఎన్నికల సిబ్బంది ర్యాండమైజేషన్ పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

కేటాయించినట్లు పేర్కొన్నారు. ర్యాండమైజేషన్ లో పోలింగ్ అధికారులు(పీవో-ప్రిసైడింగ్ ఆఫీసర్స్ ) 1255, ఇతర పోలింగ్ అధికారులు (ఓపివో )1773లను కేటాయించినట్లు తెలిపారు.ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పూర్తి నిష్పక్షపాతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే మండలాల్లో బ్యాలెట్ బాక్సులు, పోస్టల్ బ్యాలెట్ల తరలింపు, ఎన్నికల సంబంధించిన ఏర్పాట్లను జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ కలెక్టర్‌కు వివరించారు.

## హుజురాబాద్‌లో టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

(మొదటి పేజీ తరువాయి)

నిల్వ ఉంచారన్న సమాచారం మేరకు మాటు వేసి ఆదివారం తెల్లవారుజామున పిడిఎస్ బియ్యాన్ని విక్రయిస్తున్న రెండు ఆటో లను పట్టుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఓఎస్డి ప్రభాకర్ కథనం ప్రకారం... హుజురాబాద్ కేంద్రంగా వివిధ మండలాల నుండి పిడిఎస్ బియ్యాన్ని వివిధ గ్రామాల్లో కొనుగోలు చేస్తున్న పలువురు వ్యాపారస్తులు హుజురాబాద్ పట్టణ శివారులోని బోర్నపల్లి లో గల వీరాంజనేయ ట్రేడర్స్ కు చెందిన శ్రీ లక్ష్మీ రైస్ మిల్లులో నిలువ ఉంచారన్న సమాచారం రావడంతో తన సిబ్బందితో కలిసి శ్రీ లక్ష్మీ రైస్ మిల్ వద్ద మాటు వేయగా ఆదివారం తెల్లవారుజామున రెండు ఆటోలలో ఆరు క్వింటాల పిడిఎస్ బియ్యాన్ని తీసుకొని గంటు మల్లేష్, బత్తుల కుమార్ అనే మారు వ్యాపారులు శ్రీలక్ష్మి మిల్లుకు వచ్చారు. వారిని పట్టుకుని విచారించగా వారు గత నెల 30, ఈనెల 1న కూడా తాము బియ్యం తీసుకొని వచ్చామని, ఆదివారం కూడా బియ్యం తెచ్చామని, దీనికి మధ్యవర్తిగా ఎడ్ల రమేష్ వ్యవహరిస్తారని అన్నారు. కాగా మిల్లు లోపట 300 కింటాల పైన పిడిఎస్ బియ్యం నిల్వ ఉన్నాయి. కాగా పట్టుకున్న బియ్యాన్ని టాస్క్ ఫోర్సు అధికారులు సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. మిల్లు యజమాని మనోహర్ కు పిడిఎస్ బియ్యం కొనుగోలు లో సంబంధం ఉందా లేదా అన్న విషయం విచారణలో తేలుతుందని వారన్నారు. ఈ దాడుల్లో టాస్క్ ఫోర్స్ ప్రత్యేక అధికారి లక్ష్మారెడ్డి, సర్కిల్ ఇన్స్పెక్టర్ వసంత్ కుమార్, ఎస్ఐ జంపయ్య, ఫుడ్ ఇన్స్పెక్టర్ ఇల్లందుల వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 8 డిసెంబర్ 2025 3


# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలి

**-ఎస్సై రమాకాంత్**

**సూర్య బోయినిపల్లి.**

మండలం, మానువాడ మల్లాపూర్ గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల పై అవగాహన కల్పిస్తూ జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు మండల ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని ఎస్సై రమాకాంత్, పిలుపునిచ్చారు. ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ప్రజలకు పలు సూచనలు జారీ చేసారు. స్వేచ్ఛా, నిష్పక్షపాత, ఎన్నికలు జరగాలంటే ప్రతి ఓటరు బాధ్యతతో వ్యవహరించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో చట్టం,శాంతి, పరిరక్షణకు ప్రజల



సహకారం అత్యంత ముఖ్యమని ఎస్సై, పేర్కొన్నారు. రాజకీయ కారణాలతో వివాదాలు, గుంపుల ఘర్షణలు సృష్టించే ప్రయత్నాలు చేయరాదని హెచ్చరించారు. సామరస్యాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. అక్రమ ప్రయోజనాల కోసం డబ్బు, మద్యం, బహుమతులు, స్వీకరించడం నేరమని, ఇలాంటి చర్యల్లో పాల్గొనే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల ద్వారా తప్పుడు ప్రచారం, పుకార్లు, వ్యాప్తి చేయడం కూడా శాంతి భద్రతలకు ప్రమాదకరమని హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా పాటించాలని అనుమానాస్పద కదలికలు, బెదిరింపులు, అక్రమ రవాణా, లేదా బహుమతుల, పంపిణీ కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయంగా జరిగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్సై రమాకాంత్, పేర్కొన్నారు.

# మారథాన్లో రాణించిన కానిస్టేబుల్ అనిల్ యాదవ్

**- అభినందించిన జిల్లా ఎస్పీ**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాజస్థాన్ లోని జైసల్మేర్ నుండి లాంగెవాలా వరకు నిర్వహించిన ది బోర్డర్ రన్ 2025 వంద కిలోమీటర్ల అంతర్జాతీయ ప్రమాణాల అల్ట్రా మారథాన్ రన్‌లో జిల్లాకు చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ కానిస్టేబుల్ అనిల్ యాదవ్ పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచారు.అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎడారి ప్రాంతంలోని వేడి,చలి తీవ్రత, ఎత్తైన ఇసుక మేటలు వంటి సవాళ్ల మధ్య 100 కిలోమీటర్ల పొడవున సాగిన ఈ రన్‌లో పాల్గొని 14 గంటల్లో పూర్తి చేశారు. మారథాన్ అధ్యంతం కానిస్టేబుల్ అనిల్ యాదవ్ అపారమైన ధైర్యసాహసాలు, శారీరక-మానసిక దృఢతను ప్రదర్శించారు.ప్రజాసేవలో ఉంటూనే ఇటువంటి అల్ట్రా మారథాన్ ఈవెంట్లలో పాల్గొనడం ద్వారా పోలీసు శాఖలోని యువ సిబ్బందికి ఆదర్శంగా




నిలిచిన అనిల్ కు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తోపాటు అధికారులు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో కూడా ఇటువంటి పోటీలలో ప్రావీణ్యం సంపాదించి జిల్లా,రాష్ట్ర, దేశ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి కేకే

**సూర్య తంగళ్లపల్లి**



నేరెళ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులకు సమావేశం అనంతరం మాట్లాడిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి తల వంటి తోడ్పాటును అందిస్తానని, 10,11వ ప్యాకేజీ పనులను పూర్తి చేయించే బాధ్యత తీసుకొని రైతులకు అండగా ఉంటానని,గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని,గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఒకరి కంటే ఎక్కువ ఉన్న గ్రామాల్లో సేవాభావంతో ప్రజలకు,గ్రామ అభివృద్ధికి అందుబాటులో ఉండే నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్, మండల నాయకులు, ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్, వార్డు సభ్యులు వివిధ గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులు, గ్రామ పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత ఎన్నికల నిర్వహణకు పటిష్ట భద్రత

**- సిఐ వెంకటేశ్వర్లు**

**సూర్య రుద్రంగి**



తెలంగాణలో డిసెంబర్ 11న జరుగనున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రతను ఏర్పాటు చేస్తున్నామని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో పోలీసు బలగాలతో గ్రామంలోని ప్రధాన రహదారుల వెంబడి పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వారిగా నిఘా, పర్యవేక్షణ ఉంటుందన్నారు. గ్రామాల్లో ఎన్నికలు సజావుగా జరిగేందుకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో అనుమతి లేకుండా ప్రచారాలు, ర్యాలీలు నిర్వహించవద్దన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఓటర్లు రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురికాకుండా తమకు నచ్చిన వారికి స్వేచ్ఛగా ఓటు వేయాలని సూచించారు. గ్రామంలో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల నేపథ్యంలో మద్యం, డబ్బుపై ప్రత్యేక నిఘా ఉటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు శ్రీనివాస్, రమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ వాహన తనిఖీలు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలో ఎన్నికల ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని పోలీసులు తనిఖీలను మరింత కఠినతరం చేశారు. వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి ఆధ్వర్యంలో స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు ఆదివారం చేపట్టా రు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడంతో పాటు, ఎన్నికల సమయంలో అక్రమ రవాణా, ధనం పంపిణీకి చెక్ పెట్టే లక్ష్యంతో ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతున్నాయి. అనుమానం ఉన్న వాహనాలను ఆపి డ్రైవర్లకు ఆల్కహాల్ టెస్ట్ నిర్వహి స్తున్నారు. హెల్మెట్, లైసెన్స్, వాహన పత్రాలు లేని వారిపై కేసులు నమోదు చేస్తున్నారని పోలీసులు తెలిపారు. ప్రజలు చట్టాలను గౌరవించి, రోడ్డు భద్రతకు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్ఐ ఆవుల తిరుపతి విజ్ఞప్తి చేశారు.

## పెద్ద చెరువు నీరు వృథా... ఆందోళనలో మత్స్యకారులు

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామంలో వీణవంక పెద్ద చెరువు నుండి నీరు బయటకు పోవడంతో మత్స్యకారుల జీవనోపాధికి భారీ దెబ్బ తగిలింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అవసరానికి మించి నీరును వదలడంతో చెరువులో నీటి నిల్వ తగ్గడంతో చేపల పెంపకం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడింది. ఈ చెరువు కింద సుమారు 200 కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారు. కావున చెరువు నీటిని వృథా పోకుండా చూడాలని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షులు మోటం వెంకటేష్ పెద్ద, కార్యదర్శి కుమార్ స్వామి, డైరెక్టర్లు చుక్కల రవీందర్, బలవేణి రామ్, రాయిశెట్టి సదానందం, గుర్రం కొమురయ్య, రాయిశెట్టి సంపత్, డైరెక్టర్లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల చిత్రాలు

**ఆ వార్డుల్లో ఒక్కరే నామినేషన్**

**సూర్య, హుజూరాబాద్.**

పదవుల కోసం అన్నదమ్ములు, అత్తా కోడళ్ళు, వదినే మరదళ్ళు, చివరికి తల్లి బిడ్డలు పోటీపడుతున్న నేటి రోజుల్లో.... హుజూరాబాద్ మండలంలో ని 9 గ్రామాల్లో 17 వార్డుల్లో ఒక్కరే నామినేషన్ వేయడం విచిత్రంగా చెప్పుకోవచ్చు. హుజూరాబాద్ మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం ఒక్క నామినేషన్ వేసిన వార్డులు 17 ఉన్నాయి. రాంపూర్ గ్రామంలో 7 ,12 వార్డులు, రాజ పల్లిలో ఏడో వార్డు, పోతిరెడ్డి పేటలో 6వ, 7వ వార్డులు, బొత్తలపల్లి లో మూడవ, నాలుగవ, ఏడవ వార్డులు, చిన్న పాపయ్యపల్లి లో రెండవ వార్డు, కాట్రపల్లి లో 8వ వార్డు, మాందాడి పల్లి లో రెండవ, నాలుగవ వార్డులు, పెద్ద పాపయ్య పల్లి లో పదో వార్డు వెంకట్రావు పల్లి లో ఐదవ ఆరవ ఏడవ ఎనిమిదవ వార్డుల్లో ఒక్కొక్క నామినేషన్ దాఖలయ్యాయి. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత వీరిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటిస్తారు. కేవలం ఒక్క నామినేషన్ దాఖలు కావడం అవార్డుల్లో ప్రజల ఐక్యతను మండల ప్రజలు హర్షిస్తున్నారు.

## ఈశ్వర చారి మృతికి కొవ్వొత్తుల నివాళి

**సూర్య, హుజూరాబాద్.**




బీసీల రిజర్వేషన్లు ప్రభుత్వం అమలు చేయనందుకు నిరసనగా ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వర చారి మృతికి సంతాపంగా ఆదివారం రాత్రి హుజురాబాద్ పట్టణంలో ప్రజాసంఘాల నాయకులు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఎండి ఖాలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్,వేల్పుల ప్రభాకర్ ,తులసి లక్ష్మణమూర్తి, జమదగ్ని, మల్లయ్య, గోపి, తౌసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన విప్ ఆది శ్రీనివాస్

**సూర్య, వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామిని ప్రభుత్వం విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదివారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తరువాత ఆలయ పరిసరాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. ముఖ్యంగా నూతనంగా ఏర్పాటు చేసిన కోడె క్యూలైన్లు, అందులోని సీసీ రోడ్డు, క్యూలైన్ ఫ్లైఓవర్, ఉచిత దర్శనం క్యూ లైన్, 300 ప్రత్యేక దర్శనం క్యూ లైన్, వీఐపీ రోడ్డు, పార్వతీపురం ధర్మశాల రోడ్డు, లడ్డు కౌంటర్, అలాగే కొత్తగా ఏర్పాటు చేస్తున్న షాపులు వంటి పలు ప్రదేశాలను పరిశీలించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
సోమవారం 8 డిసెంబర్ 2025 4


# రంగపేటలో సర్పంచ్ అభ్యర్థి రామడుగు రవికి ఓటర్ల నిరాజనం

## - కత్తెర గుర్తు వైపు ఓటర్ల చూపు - గెలుపు ఖాయమంటున్న రాజకీయ విశ్లేషకులు

**సూర్య సారంగాపూర్**

సారంగాపూర్ మండలం రంగపేటలో సర్పంచ్ అభ్యర్థి రామడుగు రవికి ఓటర్లు నిరాజనం పలుకుతున్నారని స్థానికంగా చర్చ కొనసాగుతుంది. ఎల్లవేళలా గ్రామాన్ని అంటిపెట్టుకుని ఉంటూ ప్రజా సేవను తన బాధ్యతగా భావించి అందరి మన్ననలు పొందుతున్న రామడుగు రవి గెలుపు ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. రంగపేట సర్పంచ్ స్థానం బిసి జనరల్ కు కేటాయించగా గ్రామ ప్రజల్లో నిత్యం కలివిడిగా ఉండి ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్ గా కొనసాగుతున్న రవి సర్పంచ్ గా బరిలో నిలిచాడు. రవికి కత్తెర గుర్తు కేటాయించగా ఓటర్లు కత్తెర గుర్తు వైపే మొగ్గు చూపుతున్నారు. నిరంతరం గ్రామ అభివృద్ధే ధ్యేయంగా పరితపించే రవి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉండగా ఓటర్లు రామడుగు రవికి ప్రచారంలో బ్రహ్మ రథం పలుకుతున్నారు.



గ్రామంలోని బస్ స్టాండ్ నుండి ఆలూర్ రోడ్డు వరకు బిటి రోడ్డు నిర్మాణం తన లక్ష్యం అని, డబుల్ బెడ్రూం కాలనీ నుండి మందోట వరకు డ్రైనేజ్ నిర్మాణం, ఎల్లమ్మ గుడికి హైమాస్ లైట్లు, సిసి రోడ్డు నిర్మాణం, గ్రామంలో అంతర్గత రోడ్ల నిర్మాణం నా ఆశయమని ప్రచారం చేస్తున్నారు. అంతే కాకుండా నర్సరీ నుండి అంబేద్కర్ కాలనీకి డబుల్ బెడ్ రూమ్ నుండి స్మశాన వాటిక వరకు లైటింగ్ ఏర్పాటు ప్రతి ఇంటికి నల్ల కనెక్షన్, రాములకుంట కట్ట నుండి మందోట వరకు సిసి రోడ్డు, లైట్లు, బతుకమ్మ కుంట నుండి ఆలూరు రోడ్డు వరకు విద్యుత్ ఫోల్లు, లైట్లు ఏర్పాటు చేస్తానని ఓటర్లకు వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. రంగపేట గ్రామంలో రామడుగు రవికి రోజురోజుకు పెరుగుతున్న ఆదరణ చూస్తే సర్పంచ్ గా గెలవడం ఖాయమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## బి ఆర్ ఎస్ అభ్యర్థిని గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించిన జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్ రావు

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం తిమ్మయ్య పల్లి గ్రామంలో ఈరోజు గ్రామంలోని పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించిన జగిత్యాల జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించాలని గ్రామంలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు టిఆర్ఎస్ చేసిన అభివృద్ధి ప్రజల మరువలేదని మరోసారి టిఆర్ఎస్ను గెలిపించాలని ఆయన అన్నారు. ముఖ్య విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శివరాత్రి గంగవ్వ రాజారెడ్డిని సర్పంచిగా భారీ మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను గెలిపించి ప్రజల పక్షాన నిలిచే పరిపాలనకు తమ పూర్తి మద్దతు ఇవ్వాలని గ్రామస్తులను కోరారు. కార్యకర్తలందరిలో నూతన ఉత్సాహం నింపారు ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు పాల్గొన్నారు.

## అంగడి బట్టల వర్తక సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పద్మశాలి అంగడి బట్టల వర్తక సంఘం నూతన కార్యవర్గం ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోగా అధ్యక్షులుగా తుమ్మ గంగాధర్, ఉపాధ్యక్షులు చెట్ పెల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెట్ పెల్లి విజయ్, సంయుక్త కార్యదర్శి చౌటపెల్లి అశోక్, కోశాధికారి పోరండ్ల చంద్ర శేఖర్, డైరెక్టర్లు సామల చంద్ర శేఖర్, చిలుక లక్ష్మి నారాయణ, పోరండ్ల మురళి, కొండబత్తిని రమేష్, పడాల రమేష్, మానపురి చంద్రమౌళిలు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని మ్యాన మహేష్ అభినందించారు.

## అగ్నిప్రమాద బాధితులకు కొండగట్టు శివ సైనిక్ యూత్ 53వేల ఆర్థిక సాయం

**సూర్య మల్యాల**



కొండగట్టులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంతో మంటల్లో కాలిపోయిన చిరు వ్యాపారులకు శివ సైనిక్ యూత్ కొండగట్టు చేయూతగా ముందుకు వచ్చి ఆదివారం బాధిత కుటుంబాలకు రూ.53వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ,"ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రజలకు చేయూత ఇవ్వడం మా బాధ్యతగా భావిస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఇలాంటి సాయంతో బాధితులకు అండగా ఉంటాంఅని తెలిపారు. ఈ కార్యక్రమం లోశివ సైనిక్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గో హత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయాలి

### - గోరక్ష సంపర్క రాష్ట్ర ప్రముఖ్ రాధకృష్ణారెడ్డిజి

**సూర్య జగిత్యాల అర్బన్**



తెలంగాణ రాష్ట్రంలో గోహత్య నిషేధ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని గోరక్ష సంపర్క రాష్ట్ర ప్రముఖ్ ఉట్కూరి రాధకృష్ణ రెడ్డి కోరారు. విశ్వహిందూ పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం దేశి గోవంశ రక్షణ సంవర్ధన సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర గోరక్ష సంపర్క ప్రముఖ ఉట్కూరి రాధాకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ రెడ్డి మాట్లాడుతూ గోవులను జాతీయ ప్రాణిగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో చట్టవిరుద్ధంగా కొనసాగుతున్న గోవధలను తక్షణమే మూసివేయాలన్నారు. రాష్ట్రంలో దేవాదాయ శాఖ పరిధిలో జిల్లా స్థాయిలో గోశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 1977 గోహత్య నిషేధ చట్టాన్ని అమలు చేసి గోవులను రక్షించాలని రాధాకృష్ణ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బోయినిపెల్లి పద్మాకర్, జిల్లా కార్యదర్శి కస్తూరి రాజన్న, జిల్లా కోశాధికారి మామిడాల రాములు, జిల్లా సహ కార్యదర్శి గాజోజు సంతోష్ కుమార్, నగర సామాజిక సమరసత ప్రముక్ ఎదురు గట్ల పరంధాం తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కార్యాచరణ సమావేశం

### - టీ పి సీ ఏ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




పెన్షనర్ల సమస్యల పరి ష్కారం కోసం సోమవారం హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి సమావేశం తెలంగా ణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం జిల్లా టి. పి. సీ. ఏ. కార్యా యంలో అయన విలేకరులతో మాట్లాడుతూ హైదరాబాద్ లోని సుందర య్య కళా భవన్ లో రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశం లో పెన్షనరీ బెనిఫిట్స్, పీ ఆర్ సీ, డి. ఏ. బకాయిలు తదిత ర పెండింగ్ సమస్యలపై 33 జిల్లా ల తమ అసోసియేషన్ జిల్లా కార్యవర్గాల్లో చర్చలు జరిపి కార్యాచరణ నిర్ణయం చేస్తారన్నారు. ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి పి. సీ. హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ ముల ప్రకాష్ రావు, ఎం. డి. యా కూబ్, దిండిగాల విఠల్,కట్ట గంగాధర్,, అరిగెల విజయలక్ష్మి, బొబ్బటి కరుణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ, స్వామి వారికి ముడుపు సమర్పణ, ఉచిత అమృత నిర్గుండి కషాయం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మెన్ వద్ద గట్ట రాజన్న, వోద్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి,పెద్ది శ్రీనివాస్,ఎలిమిళ్ల సత్యనారాయణ, నాగేశ్వర్, ప్రవీణ్ -చైతన్య,గుండ శ్రీనివాస్,రాగిళ్ల మురళి-లక్ష్మి,తిరుపతి పాల్గొన్నారు.

## బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం

### - ఎన్నికల ప్రచారంలో బిజెపి జిల్లా కార్యదర్శి

**సూర్య కోరుట్ల రూరల్**



మండలం లోని ఆయిలాపూర్,చిన్న మెట్ పల్లి,వెంకటాపూర్,గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించి బీజేపీ బలపరిచిన అభ్యర్థులను భారి మెజారిటీ తో గెలిపించాలని కోరుతూ కార్యకర్తల గెలుపే నాయకుల గెలుపే లక్ష్యంగా బిజెపి అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించి అభివృద్ధిని కోరుకోవాలని బిజెపితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన అన్నారు కోరుట్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో బీజేపీనాయకులు ప్రచారం చేస్తూ ప్రజల మాట మంచి తో ప్రచారాన్ని సాగిస్తున్నారు బిజెపి జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి,దిశ కమిటీ మెంబర్,శ్రీ వడ్డేపల్లి శ్రీనివాసన్, వారితోపాటు బిజెపి,మరియు బిజేవైఎం, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన సూరజ్ శివ శంకర్

**సూర్య జగిత్యాల**



ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చేరిన విద్యార్థి శివానం దకు జగిత్యాల పట్టణానికి చెందిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సూరజ్ శివ శంకర్ పదివేల రూపా యలు ఆర్థిక సాయం అందించారు. అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం అటవీ ప్రాంతంలోని దస్నాపూర్ గ్రామంలోని ఆదివాసి కుటుంబానికి చెందిన రాజేశ్వర్ పూజ దంపతుల కుమార్తె శివానంద ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఇచ్చోడ గురుకులంలో ఇంటర్మీడియట్ చదివి ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ంది. వికారాబాద్ పట్టణం లోని మహావీర్ మెడికల్ కళాశాల లో ఎస్ టి కేటగిరిలో ఉచితంగా సీటు పొందిన శివానంద మాట్లాడుతూ తమ ఆది వాసి తెగకి గుర్తింపు తేవాలని కష్టపడి చదివి డాక్టర్ని అయ్యి ఏజెన్సీ ప్రాంతంలోని వాళ్లకు సేవ చేయాలని లక్ష్యం శివానంద మెడికల్ కళాశాలలో బుక్స్ కు హాస్టల్ ఫీసు చెల్లించాల్సిన అవసరం ఉన్నదని మిత్రుల ద్వారా తెలుసుకున్న బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత సూరజ్ శివశంకర్ ఇంద్రవెల్లి దస్నాపూర్ వెళ్లి శివానంద తల్లిదండ్రులను కలిసి వారితో వికారా బాద్ పట్టణంలోని మెడికల్ కళాశాలకు వెళ్లి శివానందకు తల్లిదండ్రుల సమక్షం లో పదివేల రూపాయలు అందించారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

పెద్దపల్లి

సోమవారం 8 డిసెంబర్ 2025




# 'ఖని' ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా మాధవరావు

**సూర్య-గోదావరిఖని:**
ఇక్కడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా డి.మాధవరావు, ఉపాధ్యక్షులుగా జీవన్ బాబు నిట్టూరి, వి.సుధాకర్ రావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రధాన ఎన్నికల అధికారి ఏ.లచ్చయ్య ప్రకటించారు. ఈ మేరకు ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన ఆ క్లబ్ సర్వసభ్య సమావేశం అనంతరం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. సంయుక్త కార్యదర్శిగా పైడాకుల బిక్షపతి, మామిడి కుమారస్వామి, కోశాధికారిగా టీ.రాజ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శిగా గోలి సమ్మిరెడ్డి ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యవర్గ సభ్యులుగా ఎం.రామ్ శంకర్, రాందేని సదానందం, కిషోర్ యాదవ్, మాటేటి శ్రీనివాస్, సిహెచ్.కొండాల్ రెడ్డి, జి.రవీందర్, పూసాల శ్రీధర్, కె.మనోహర్ రెడ్డి,



వడ్డేపల్లి దినేష్, జి.తిరుపతి, బొల్లం మధుబాబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. నూతన కమిటీ ప్రకటన అనంతరం కొత్తగా ఎన్నికైన కమిటీ కార్యవర్గంలోకి మరికొంత మందిని ఆహ్వానించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు ఎం.వంశీ, సీనియర్ జర్నలిస్టులు ఏ.రవీందర్ రెడ్డి, మాదాసు రామ్మూర్తి, కోల లక్ష్మణ్, పాలకుర్తి విజయ్ కుమార్, జక్కం సత్యనారాయణ, దయానంద్ గాంధీ తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘన సన్మానం

**సూర్య, గొల్లపల్లి**




జగిత్యాల జిల్లా ఆర్ఎంపి, పిఎంపి అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన కోశాధికారి గూడ లక్ష్మీనారాయణను ఘనంగా గొల్లపల్లి మండలం ఆర్ఎంపి, పిఎంపి సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కోశాధికారి గూడ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా కోశాధికారి పదవికి న్యాయం నిర్వర్తిస్తూ జిల్లాలోని తోటి సభ్యులకు సహాయ సహకారాలు అందిస్తూ గొల్లపల్లి ఆర్ఎంపీ, పీఎంపీ సంఘం యొక్క అభివృద్ధిలో పాలుపంచుకొంటానని అన్నారు. జిల్లాలోని కోశాధికారి పదవి రావడానికి గొల్లపల్లి మండల ఆర్ఎంపీ, పిఎంపి సహకారం తనకి ఎంతో తోడ్పడిందని గొల్లపల్లి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. మొదటి నుండి గొల్లపల్లి మండలంలోని సభ్యులందరూ క్రమశిక్షణతో ఉంటూ సంఘానికి మంచి పపేరు తె చ్చారని గుర్తు చేశారు. అనంతరం ఆర్ఎంపీ పి.ఎం.పి సభ్యులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ సభ్యులందరూ మన మండలంలోని తమ తమ గ్రామంలోని ప్రజలకు సేవ చేయడంలో ఆర్ఎంపీ, పిఎంపి మిత్రులు ముందుండాలని ఇప్పటివరకు గ్రామాలలోని ప్రజలు ఆర్ఎంపి, పిఎంపి గ్రామీణ వైద్యుడు అంటే కుటుంబంలోని ఒక వ్యక్తిగా గౌరవిస్తున్నారు కాబట్టి ఆపద సమయాలలో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్యం చేసుకుంటూ మంచి మనసుతో సేవ చేసే గుణం మనందరిలో ఉండాలని సంఘ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మండల ఆర్ఎంపీ, పిఎంపి అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రవి, కోశాధికారి సతీష్, గౌరవాధ్యక్షులు నరహరి, సభ్యులు పాల్గొన్నారు.

## సుందిళ్ల 9న హుండీ లెక్కింపు

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో హుండీ లెక్కింపు ఈ నెల 9న నిర్వహించను న్నట్లు ఆలయ కార్యనిర్వాహక అధికారి రాజ్ కుమార్ తెలిపారు. భక్తుల సమక్షంలో పారదర్శకంగా లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.



శ్రీ లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానము, సుం...
మం॥ రామగిరి, జిల్లా పెద్దపల్లి (తెలంగాణ)

హుండీ లెక్కింపు

## రాష్ట్రస్థాయి అబాకాస్ కాంపిటిషన్ లో ఎంపిక

**-చిగురుమామిడి డార్విన్ స్కూల్ విద్యార్థులు.**

**-విద్యార్థులను అభినందించిన స్కూల్ ప్రిన్సిపాల్ సమ్మిరెడ్డి**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డార్వి న్ స్కూల్ విద్యార్థి ని పీ సామాన్విత (జూనియర్ లెవెల్2) స్టేట్ లెవెల్ కి సెలెక్ట్ అయినట్లు డార్విన్ స్కూల్ ప్రిన్సిపాల్ కోంపెల్లి సమ్మిరెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో జరిగిన అబాక స్కూటీలో తమ విద్యార్థులు పాల్గొని రాష్ట్రస్థాయికి సెలెక్ట్ కావడం అభినందనీయమని డార్విన్ స్కూల్ ప్రిన్సిపాల్ కొంపెల్లి సమ్మిరెడ్డి విద్యార్థులను అభినందించారు.జిల్లాస్థాయిలో రాణించిన విద్యార్థులను డార్విన్ స్కూల్ ప్రిన్సిపల్ సమ్మిరెడ్డి,కరస్పాండెంట్ దమయంతి, ఉపాధ్యా యులు పత్తెం జ్యోతి,పోటు మౌనిక రెడ్డి,ఉపాధ్యాయులు అభినందించారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ విజయ,లక్ష్యం

**సూర్య కోరుట్ల రూరల్**

జువ్వాడి నర్సింగరావు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆదేశాల మేరకు సర్వరాజ్ పల్లె సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల ఎన్నికల సందర్భంగా ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ల గెలుపు కొరకు ఇంటింటా ప్రచారం చేయడం నిర్వహించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ నాయకులు ప్రచారం కొనసాగించారు ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు మహిళా ఫ్రీ బస్సు సౌకర్యం ఇందిరమ్మ గృహాలు వీటి అభివృద్ధి గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. సందర్భంగా సర్వరాజ్ పల్లె లోని ప్రజలు ఊరుకు సంబంధించిన పలు సమస్యలు తెలియజేయడం జరిగినది ఇట్టి వాటిని గౌరవ నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ద్వారా ఇటి సమస్యలను పరిష్కారం చేస్తామని తెలియజేయడం జరిగినది అలాగే కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల గురించి మరియు సంక్షేమ పథకాల కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడం జరిగినది ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేసినారు ఈ కార్యక్రమంలో బలిజ రాజారెడ్డి, బద్ది మురళి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, మహమ్మద్ అన్వర్, సంఘ లింగం, సర్పంచ్ మరియు వార్డు అభ్యర్థులు ప్రజలు పాల్గొన్నారు.



## రాంపల్లి సర్పంచ్ ఏకగ్రీవం

**సూర్య - పెద్దపల్లి రూరల్**



మండలంలోని రాంపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ గా కనపర్తి సంపత్ రావు ఏకగ్రీవం ఖరారు అయినట్టే. సంపత్ రావు, దేవేందర్ రావు లు ఇద్దరు నామినేషన్ వేయగా దేవేందర్ రావు ఆదివారం తన నామినేషన్ ఉపసంహరించుకోవడంతో కనపర్తి సంపత్ రావు ఏకగ్రీవం ను అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. సంపత్ రావును పలువురు గ్రామస్తులు అభినందించారు.

## జాతీయస్థాయి ఖో ఖో పోటీలకు ఎంపిక

**సూర్య - పెద్దపల్లి రూరల్**






పెద్దపెల్లి జిల్లా ఖో-ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్స్ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు పెద్దపల్లి జిల్లా లో నిర్వహించారు. ఈ పోటీల నుండి జాతీయస్థాయి ఖో -ఖో క్రీడా పోటీలకు శేషికుమార్, మనస్వి రావు ఎంపిక కాగా, అదేవిధంగా జూనియర్స్ విభాగం నుంచి నిఖిల్ మరియు నాగ జ్యోతి జాతీయ స్థాయి ఖో-ఖో పోటీలకు ఎంపికైనట్లు అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, వేల్పుల. కుమార్ తెలిపారు. రాష్ట్రస్థాయిలో జరిగిన పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి ఖో -ఖో జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా పెద్దపల్లి జిల్లా ఖో -ఖో సంఘం బాధ్యులు కోచ్ నరేష్, (భూపాలపల్లి) నారాయణ, షేఫీ, ఉమామహేశ్వర్, తిరుపతి రెడ్డి, అభినందనలు తెలిపారు.

## అయ్యప్ప ఆలయంలో సిరిసిల్ల డిసిసి అధ్యక్షుడు ప్రత్యేక పూజలు

**సూర్య - సుల్తానాబాద్**



సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రినగర్ లో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయాలలో ఆదివారం సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రమేష్ శర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అయ్యప్ప స్వామి దేవాలయం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, గురు స్వామి సాయిరీ మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి మెమెంటోను అందించారు. ఈ సందర్భంగా సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ ఆలయాన్ని ఎనిమిది నెలల్లోనే నిర్మాణం పూర్తిచేసి ప్రారంభించడం ఎంతో శ్రమతో కూడినదని, అయ్యప్ప దయతో అందరూ సుఖ సంతోషాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, కాంగ్రెస్ నాయకులు పన్నాల రాములు, అమీరిశెట్టి తిరుపతి, పన్నాల తిరుపతి, ఆకుల రాములు, ముస్థాల రవీందర్, అయ్యప్ప స్వాములు, మహిళలు, తదితరుల పాల్గొన్నారు

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దాసరి కుమార్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమపివీరావు పరామర్శించారు. వారి కుటుంబానికి 50 కిలోల బియ్యం ను అందచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# పంచాయతీల బలోపేతమే సర్కార్ లక్ష్యం

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**సూర్య గన్నేరువరం**

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలను పటిష్టం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఆదివారం గన్నేరువరం మండలంలోని పార్వెల్ల, గన్నేరువరం, చొక్కారావుపల్లి, యాస్వాడ, సాంబయ్యపల్లి మాదాపూర్, జంగపల్లి, గునుకుల కొండాపూర్, చీమలకుంటపల్లి గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బీఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీలను నిర్వీర్యం చేసిందని, పంచాయతీలకు సంబంధించిన నిధులు ఇతర పనులకు మళ్లించి ఆ వ్యవస్థను పూర్తిగా బలహీనపర్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తున్నదన్నారు. పంచాయతీలకు ఆర్థిక పుష్టి కల్పిస్తున్నదని, గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నదని ఆయన చెప్పారు. అంతే



కాకుండా గ్రామపంచాయతీలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని, సొంత భవనం లేని పంచాయతీలకు, నూతన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. దేశానికి పట్టుగొమ్మలైన పల్లెల సర్వతోముఖాభివృద్ధికి రేవంత్ రెడ్డి సర్కార్ చిత్తశుద్ధితో పని చేస్తున్నదని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చెప్పారు. మంచి పనులు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. ఈనెల 14న జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో సర్పంచులు, వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలు చేసే అబద్ధపు ప్రచారాలను నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, అరికాంతం గోపాల్ రెడ్డి, కటకం తిరుపతి, సంగు లక్ష్మి - దేవయ్య బొడ్డు సునిల్, జువ్వాడి మన్మోహన్ రావు, సిహెచ్ శ్రీధర్ రెడ్డి, మాతంగి అనిల్, నల్ల చంద్రారెడ్డి, ఈగ రాజయ్య, ఎం తిరుపతిరెడ్డి, మామిడిపల్లి అంజయ్య, గడ్డం మహిపాల్ రెడ్డి, గంగాధర అంజి, వరుకోలు వెంకట్, నాగపురి శంకర్, బామండ్ల అంజితోపాటు సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు పాల్గొన్నారు.



## అపూర్వంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, హుజూరాబాద్ రూరల్.**

హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ శివారులో జమ్మికుంట ఉన్నత పాఠశాల 1983-84 పదవ తరగతి చదివిన బాల్య మిత్రుల సేవాసమితి ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది. 41 సంవత్సరాల తర్వాత కలుసుకున్న ఆ మిత్రులు తమ గత అనుభవాలను నెమరు వేసుకున్నారు. బాల్య మిత్రుల%శీ%తా సేవాసమితిగా ఏర్పడి సమాజ సేవ చేయడానికి నిర్ణయించినట్లు అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు తెలిపారు. వృద్ధులకు వికలాంగులకు ఆర్థిక సహాయం అందించడం, ఇల్లందకుంట దేవస్థానంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం నిర్ణయించినట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్య మిత్రుల సేవాసమితి కమిటీ ప్రతినిధులు ఎం. సంపత్ రావు, ఎం. వెంకటరెడ్డి, రెబెల్లి. సంపత్ కుమార్, కె. గణపతి, ఆర్. అశోక్, శ్రీనివాస్, శ్రీమతి సునీత, అనిత తదితరులు పాల్గొన్నారు

## హైదరాబాద్‌లో 'స్టోరీస్ ఫ్రమ్ ఇండియా-6' ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్ టౌన్**

హైదరాబాద్ బిర్లా సైన్స్ సెంటర్ భాస్కర ఆడిటోరియంలో ఆదివారం సాయంత్రం కరీంనగర్‌కు చెందిన ప్రముఖ కవులైన సబ్బని లక్ష్మీనారాయణ, సంకేపల్లి నాగేంద్ర శర్మలు ఆంగ్లంలో రచించిన కథలు చోటు చేసుకున్న స్టోరీస్ ఫ్రమ్ ఇండియా-6 కథాసంకలనాన్ని ఆవిష్కరించారు. యుకియోటో అంతర్జాతీయ ప్రచురణ సంస్థ ప్రచురించిన ఈ సంకలనంలో దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 18 మంది కవులు, రచయితల కథలు-కవితలు అంగీకరించబడ్డాయి. ఈ సందర్భంగా వారి కథలు అంతర్జాతీయ స్థాయి ఆంగ్ల సంకలనంలో ప్రచురితమై ఆవిష్కరించబడినందుకు కరీంనగర్ శ్రీ అరబిందో సొసైటీ అధ్యక్ష-కార్యదర్శులు కోల అన్నారెడ్డి, ఉప్పల రామేశం, సాయినగర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష-కార్యదర్శులు బొజ్జ రాజు, ఎన్. సురేందర్ రెడ్డి, పీవీ సాహిత్య పీఠం అధ్యక్షులు కేవీ సంతోష్ బాబు, పి.ఆర్.టి.యు నగర్ జిల్లా అధ్యక్షుడు గోనె శ్రీనివాస్, ఉపాధ్యాయులు చిందం రమేష్, వెల్ముల జైపాల్ రెడ్డి, బొమ్మకల్ రైతు సంఘ నాయకుడు కె. నారాయణ రెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.





## మానసిక ఉల్లాసానికి, క్రీడలు,వ్యాయామం అవసరమే

### - సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం

**సూర్య కరీంనగర్ టౌన్**

భగత్‌నగర్‌లోని స్టార్ ఫిట్నెస్ జిమ్ యాజమాన్యం ఆధ్వర్యంలో స్థానిక శివాలయం నుండి అంబేద్కర్ స్టేడియం వరకు 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం మాట్లాడుతూ ఇప్పుడున్న కలుషిత వాతావరణం, జంక్ ఫుడ్ మూలంగా చిన్న వయసులోనే ఉబకాయం మధుమోహ వ్యాధిగ్రస్తులవుతున్నారని, రోజుకు ఒక గంట చొప్పున వాకింగ్, జిమ్ వ్యాయామం, స్విమ్మింగ్, క్రీడలు కానీ చేయాలని అప్పుడే మానసిక ఉల్లాసం, దృఢమైన శక్తి సామర్థ్యాలు వస్తాయని అన్నారు. ప్రతిరోజు ఎక్సర్సైజులు చేయాలని జంక్ ఫుడ్ కల్తీ ఆహారానికి దూరంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వం వాడవాడలకు పార్కులు ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వస్తున్న పేద విద్యార్థులకు ఉచిత పోలీస్ శిక్షణ, క్రీడా నైపుణ్యం శిక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టార్ జిమ్ నిర్వాహకులు అజయ్, రవి, కోచ్ ప్రసాద్, వ్యాయామకారులు శ్రీనివాస్, రమేష్,సంధ్య, స్వప్న, మమత,తిరుపతి, కృష్ణ,తిరుపతి, రాజు యాదవ్, మధు, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఆర్థిక సాయం అందించిన సూరజ్ శివ శంకర్

**సూర్య జగిత్యాల**

ఎంబిబిఎస్ మొదటి సంవత్సరం చేరిన విద్యార్థి శివానం దకు జగిత్యాల పట్టణానికి చెందిన ఉత్తమ ఉపా ధ్యాయ అవార్డు గ్రహీత సూరజ్ శివ శంకర్ పదివేల రూపా యలు ఆర్థిక సాయం అందించారు. అదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం అటవీ ప్రాంతంలోని దస్నాపూర్ గ్రామంలోని ఆది వాసి కుటుంబానికి చెందిన రాజేశ్వర్ పూజ దంపతుల కుమార్తె శివానంద ప్రభుత్వ వసతి గృహంలో ఉంటూ ఇచ్చోడ గురుకులంలో ఇంటర్మీడియట్ చదివి ఆల్ ఇండియా స్థాయిలో నిర్వహించిన నీట్ పరీక్షలో ఉత్తమ ర్యాంక్ సాధించి ంది. వికారాబాద్ పట్టణం లోని మహావీర్ మెడికల్ కళాశాల లో ఎస్ టి కేటగిరిలో ఉచితంగా సీటు పొందిన శివానంద మాట్లాడుతూ తమ ఆది వాసి తెగకి గుర్తింపు తేవాలని కష్టపడి చదివి డాక్టర్ని అయ్యి ఏజెన్సీ ప్రాంతంలోని వాళ్లకు సేవ చేయాలని లక్ష్యం శివానంద మెడికల్ కళా శాలలో బుక్స్ కు హాస్టల్ ఫీసు చెల్లించాల్సిన అవసరం ఉన్నదని మిత్రుల ద్వారా తెలుసుకున్న బెస్ట్ టీచర్ అవార్డు గ్రహీత సూరజ్ శివశంకర్ ఇంద్ర వెల్లి దస్నాపూర్ వెళ్లి శివానంద తల్లిదండ్రులను కలిసి వారితో వికారా బాద్ పట్టణంలోని మెడికల్ కళాశాలకు వెళ్లి శివానందకు తల్లిదండ్రుల సమక్షం లో పదివేల రూపాయలు అందించారు.



## ప్రజా సంక్షేమం కోసమే బీజేపీ....!

### - గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి క్రిష్ణ

**సూర్య తిమ్మాపూర్**

ప్రజా సంక్షేమం కోసమే బీజేపీ పనిచేస్తుందని గోల్కొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా తిమ్మాపూర్ మండలం లో బీజేపీ మద్దతుతో పోటీ చేస్తున్న అభ్యర్థుల ప్రచార సరళి ని పరిశీలనలో భాగంగా ఆదివారం రామక్రిష్ణ కాలనీ, ఇందిరానగర్, పోరండ్ల, మన్నెంపల్లి, గొల్లపల్లి గ్రామాలలో పర్యటన చేసారు. ఈ సందర్బంగా రామక్రిష్ణ కాలనీ లో సర్పంచ్ గా పోటీ చేస్తున్న సుగుర్తి రేఖ-జగదీశ్వరా చారి కి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న మహిళా బీజేపీ కార్యకర్తలతో మాట్లాడారు. ఇంటింటికి తిరుగుతూ కేంద్రం లో బీజేపీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించాలని తెలిపారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ద్వారా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి ని వివరించాలని తెలిపారు. మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,ఎన్నికల పరిశీలకులు సానగొండ వాసు, రవి, బూత్ కార్యకర్తలు కోతి రాజు తదితరులు పాల్గొన్నారు.

## విషాహారం తిని 76గొర్రెలు మృతి

### - తడుక గంగన్న 50 గొర్రెలు దండిక మల్లేశం 26 గొర్రెలు మృతి చెందాయి.

**సూర్య మల్యాల**

విష హారం తిని దాదాపు 76 పైగా గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని రావన్న పేట గ్రామంలో చోటు చేస ుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మల్యాల మండలం లోని రామన్నపేట గ్రామానికి చెందిన తడుక గంగన్న దండిక మల్లేశం గొర్రెల కాపరులు గొర్రెలను నూక పెల్లి గ్రామం శివారులో ఓ రైస్ మిల్ ప్రాంతంలో పొలంలో మేపుతున్నారు ఆ ప్రాంతం లో విషపు ఆహారం తినడం వలన శనివారం రాత్రి తడక గంగన్న 50 గొర్రెలు దండిక 26గొర్రెలు పైగా మృతి చెందినట్లు బాధితులు తెలిపారు దాదాపు తొమ్మిది లక్షల 50 వేలు పైగా నష్టం వాటిల్లినట్టు గొర్రెల కాపరులు తెలిపారు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

**సూర్య రుద్రంగి**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని చెక్ పోస్ట్ ఇంచార్జ్ వంశీ, హెడ్ కానిస్టేబుల్ పద్మారావు ఆదివారం పట్టుకొని సీజ్ చేశారు. చెకోపోస్టు ఇంచార్జ్ వంశీ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా రుద్రంగి మండల కేంద్రం నుండి దేగావతండా గ్రామానికి చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 4వేల విలువ గల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు.

## ఎస్ఎస్టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య, వేములవాడ**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ప్రత్యేక పల్లకి సేవ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పల్లకి సేవ, స్వామి వారికి ముడుపు సమర్పణ, ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండర్ ఛైర్మెన్ వడ్ల గట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, భారతాల రాజ సాగర్, వడ్లగట్ట గోపి -స్వాతి,పెద్ది శ్రీనివాస్,ఎలిమిళ్ల సత్యనారాయణ, నాగేశ్వర్, ప్రవీణ్ -చైతన్య,గుండ శ్రీనివాస్,రాగిళ్ల మురళి-లక్ష్మి,తిరుపతి పాల్గొన్నారు.

# సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలి

**- గోపాల్ రావు పేటలో పోలీసుల మార్చ్ ఫాస్ట్ - చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్**

**సూర్య రామడుగు**

గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతలపరిరక్షణలో భాగంగా రామడుగు మండలం గోపాలరావుపేట్ గ్రామంలో ఆదివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్/మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. ఈ నెల 11న జరగనున్నర సర్పంచ్ ఎన్నికల సందర్భంగా చొప్పదండి శ్రీ ప్రదీప్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు నిష్పక్షపాతంగా హింసా రహితంగా ప్రశాంతంగా జరగేందుకు పోలీసు వ్యవస్థ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ప్రజలకు ఎన్నికల సమయంలో శాంతి క్రమశిక్షణ పాటించాల్సిన అవసరాన్ని



వివరించారు. ఎన్నికల నియమాలు చట్టబద్ధమైన ప్రవర్తననేర నియంత్రణ చర్యలపై అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియలో చట్టం ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రతికూల కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ముఖ్య ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది పర్యటించి ప్రజలకు శాంతి భద్రతల నిర్వహణలో పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలు బాధ్యతతో వ్యవహరించాలని ఏవైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామడుగు ఎస్ఐ కే రాజు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

CI Sir Choppadandi -8712670721
SI sir Ramadugu –8712670767

## కరీంనగర్ కర సేవకులు బండి సంజయ్, గుజ్జ శ్రీనివాస్ లను సన్మానించిన గుగ్గిల్లపు రమేష్

**సూర్య కరీంనగర్**



శౌర్య దినోత్సవం సందర్భంగా నాటి కరీంనగర్ కర సేవకులు కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్, బిజెపి సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్ లను కరీంనగర్ మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరసేవ సన్మాన గ్రహీతలు నాటి రోజులను గుర్తు చేసుకుని మాట్లాడారు. 06/12/1992న చోటుచేసుకున్న చారిత్రాత్మక ఉద్యమ సంఘటనలో కరీంనగర్‌కు చెందిన నాయకులు కొంతమంది కరసేవకులు ఉద్రిక్త పరిస్థితుల మధ్య భద్రతా వలయాలను దాటి బాబరి నిర్మాణం వద్దకు చేరిన విషయాన్ని వారు గుర్తుచేశారు. ఆ కాలంలో జరిగిన ఘటనలు దేశ రాజకీయ-సామాజిక పరిణామాలపై మహత్తర ప్రభావం చూపాయని , , అప్పటి ఉద్యమంలో పాలుపంచుకున్న వేలాది కరసేవకుల పాత్ర త్యాగాలు మరువలేనిమన్నారు.ఎంతోమంది త్యాగమే ఈరోజు అయోధ్యలో నిలిచిన భవ్య శ్రీ రామ ఆలయ నిర్మాణానికి పునాది అయిందన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ కరపత్రాల పంపిణీ

**సూర్య కరీంనగర్ టౌన్**




ఆదివారం రోజున కృషి యూత్ అసోసియేషన్ రేకుర్తి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు భద్రత జాగ్రత్తలు సూచనలు చేసినారు. రేకుర్తి లోని అంబేద్కర్ చౌరస్తాలో శాతవాహన యూనివర్సిటీ కూడలిలో, ప్రైవేట్ మార్కెటింగ్ బిజినెస్ ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాల జరగకుండా వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేసినారు.రోడ్డు ప్రమాదాల నివారణ భద్రత సూచనల కరపత్రాలను వాహనదారులకు అందజేసి వివరించినారు.కృషి యూత్ ప్రతినిధులు మాట్లాడుతూ రోజు రోజుకు రోడ్డు ప్రమాదాలు జరగడం వల్ల చాలా మంది మరణిస్తున్నారు, గాయపడుతున్నారని అన్నారు, ఇటీవల జరిగిన 3 బస్సు ప్రమాదాల్లో మృతి చెందిన వారిని దృష్టిలో పెట్టుకొని మనము జాగ్రత్తగా ఉండాలని హెల్మెట్ తప్పక ధరించాలని మద్యం సేవించి వాహనం నడపవద్దని, మైనర్లకు వాహనాలు ఇవ్వద్దన్నారు నిదానంగా వెళ్లాలని వివరించినారు రోడ్డు ప్రమాదాలు జరిగితే వారి కుటుంబాలు రోడ్డున పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కృషి యూత్ అసోసియేషన్ ప్రతినిధులు బండారి చంద్రయ్య, దుర్గం లింగమూర్తి, దుర్గం శ్రీనివాస్, బోర్లకుంట రేవంత్, జాడి అశోక్ , గొర్రెపాటి దిలీప్, గొల్లె ప్రసాదు, పి. వైకుంఠ రావు ,ట్రాఫిక్ కానిస్టేబుల్ తదితరులు అవగాహన చేసినారు

## కెపిఎస్ టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్ -2026 డిసెంబర్ 14న

**- 3వ తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు అవకాశం**
**- ప్రతిభావంతులకు అప్ టు 100% స్కాలర్‌షిప్**
**- కోట పబ్లిక్ స్కూల్ చైర్మన్ డాక్టర్ డి అంజిరెడ్డి**

**సూర్య కరీంనగర్**



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి కోట పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో కోట టాలెంట్ ఎంకరేజ్మెంట్ ఎగ్జామ్-2026 ఈనెల డిసెంబర్ 14న నిర్వహించనున్నట్లు స్కూల్ చైర్మన్ డాక్టర్ డి. అంజిరెడ్డి ఆదివారం వెల్లడించారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన కోట పబ్లిక్ స్కూల్‌లో ఆవిష్కరించారు.3వ తరగతి నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొనవచ్చునని తెలిపారు. ప్రస్తుత తరగతి సిలబస్ ఆధారంగా పరీక్ష నిర్వహించ బడుతుందని, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అప్ టు 100% స్కాలర్‌షిప్ తో పాటు పూర్తిగా ఉచిత విద్య అందించనున్నట్టు డాక్టర్ అంజిరెడ్డి చెప్పారు.అదనంగా, ఐఐటి-జేఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు ఆరవ తరగతి నుంచే ప్రత్యక్ష శిక్షణ కల్పించనున్నట్లు వెల్లడించారు. ఒక ఎకరం నర విస్తీర్ణంలో ఉన్న విశాలమైన క్యాంపస్, ఏసీ డిజిటల్ క్లాస్ రూమ్స్, ప్రతి తరగతిలో పరిమిత విద్యార్థులు, అత్యాదునిక ల్యాబ్స్, లైబ్రరీ వంటి అత్యుత్తమ సౌకర్యాలను స్కూల్ కలిగి ఉందని వివరించారు.ఎంజీ షోరూం పక్కన, జగిత్యాల రోడ్, రేకుర్తిలో గల కోట పబ్లిక్ స్కూల్‌లో ఈ పరీక్ష నిర్వహించబడుతుందని చెప్పారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ డి. అంజిరెడ్డి కోరారు.

## మాకిచ్చిన హామీలు అమలు చేయండి

**- సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం**

**సూర్య, హుజురాబాద్**



సమగ్ర శిక్షా ఉద్యోగులకు ప్రవేశ పెట్టబోతున్న ఫేస్ రికగ్నైజ్ సిస్టమ్ హాజరు విధానాన్ని స్వాగతిస్తున్నప్పటికి, ప్రభుత్వం మాకిచ్చిన హామీలు మాత్రం నెరవేర్చడం లేదని తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గుండ రాజిరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం డిసెంబర్ 9 నుండి జనవరి 7 వరకు తమ సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేశామన్నారు. కాగా ఈ సందర్భంలో ప్రభుత్వం సమగ్ర శిక్ష ఉద్యోగులకు సమస్యలైన ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్, సమ్మె కాలం జీవితం కూడా ఇస్తామని హామీ ఇచ్చిందని, మా సమస్యలను విభజిస్తూ క్యాబినెట్ సబ్ కమిటి ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా ఉద్యోగుల విధుల పట్ల నియమ, నిబంధనలు అమలు చేస్తుందో, తమ సమస్యల పరిష్కారంలో కూడా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకొని చిత్తశుద్ధితో అమలు చేయాలని ఆన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని అడిగితే అది కేంద్ర ప్రభుత్వ పరిధిలోకి వస్తుందని, తమకు సంబంధం లేదని విద్యాశాఖ అంటుందన్నారు. రాష్ట్ర విద్యాశాఖలో భాగమై ప్రభుత్వ ఆదేశాలతో విద్యాశాఖ అభివృద్ధికై సేవలు అందిస్తున్నాం అని అన్నారు. ఉద్యోగులకు కేవలం 19,500 రూపాయలు మాత్రమే పొందుతున్నామని, అన్ని అర్హతలతో 18 సంవత్సరాలుగా పని చేస్తున్న వేతనం చాలా తక్కువగా ఉందన్నారు. శ్రమ దోపిడీకి గురవుతున్న తమ సమస్యలు వెంటనే ప్రభుత్వం సానుకూల దృష్టితో ఆలోచించి పరిష్కరించాలన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**-ఒకరిపై కేసు నమోదు**

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట దగ్గర అక్రమంగా తరలిస్తున్న ఇసుకతో కూడిన ఒక ట్రాక్టర్ ని అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి లేకుండా వేరే గ్రామాలకు తీసుకెళ్తున్న పప్పుకృష్ణ ట్రాక్టర్ ని రేణిగుంట గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది.ఇట్టి పట్టుబడిన ట్రాక్టర్ ను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్ కి తీసుకురావడం జరిగింది.ఎవరైనా ఇలా అక్రమంగా ఇసుకను తరలించి నాట్లయితే కేసు చెయ్యడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## పూజలో పాల్గొన్న మాజీ మేయర్

**సూర్య కరీంనగర్**



భగత్ నగర్ లోని హెలిపాడ్ గ్రౌండ్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో వేద పండితులచే శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి అష్టోత్తర శత కలశ అభిషేకము, ఆరాధన, అర్చన, మూలమంత్ర శ్రీరామ, హనుమత్ హెూమము కార్యక్రమంలో పాల్గొని అన్నదాన వితరణ కార్యక్రమాన్ని మాజీ మేయర్ యాదగిరి అపర్ణ సునీల్ రావు దంపతులు ప్రారంభించినారు.కార్యక్రమంలో కాలనీ వాసులు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆది శంకరాచార్యులకు ఫలపంచామృతాభిషేకం

**సూర్య కరీంనగర్**



ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఆదివారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో కొలువై ఉన్న ఆది శంకరాచార్యుల వారికి ఆలయ అర్చకులు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం, విశేష హారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేసారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మన్, ఆలయ కమిటి బాధ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతి, తొడుపుపూరి వేణుగోపాల్‌తోపాటు భక్తులు పాల్గోన్నారు.

## రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు వోవెల్స్ స్కూల్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్ టౌన్**



విశ్వం ఎడ్యూటెక్ సంస్థ నిర్వాహకులు ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో జోనల్ స్థాయి అబాకస్ పోటీలను నిర్వహించారు. సుమారు 50 పాఠశాలలకు సంబదించిన విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీలలో స్థానిక విద్యానగర్ లోని వోవెల్స్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపర్చారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు కె. అనూహ్య (ఛాంపియన్), జె. రితిక్ రెడ్డి (ఛాంపియన్) మరియు జి. సాత్విక్ రెడ్డి (బెస్ట్ పర్ఫార్మర్ ) వివిధ కేటగిరిలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన ఎం. శ్రీహర్ష, ఓ. విరాట్, కె, హవిష మరియు ఆర్. మహంత్ లు ప్రోత్సాహక బహుమతులు పొందారు. ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు సంస్థ నిర్వాహకులు బహుమతులు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అబాకస్ ట్రైనర్లు శ్రవంతి, మాధురి, స్వాతి, వోవెల్స్ స్కూల్ కరెస్పాండంట్ జె. తిరుపతి రెడ్డి, ప్రిన్సిపాల్ మమత పాల్గొన్నారు. బహుమతి పొందిన విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అభినందించింది.

## మహిళా బ్లూ కోట్స్ సిబ్బందికి ప్రశంసా పత్రాలు

**సూర్య, చొప్పదండి**



మహిళల సమస్యల పై మహిళా బ్లూ కోట్స్ సిబ్బంది అంకిత భావంతో పని చేయాలని ఎస్ ఐ నరేష్ రెడ్డి అన్నారు.కరీంనగర్ కమిషనరేట్ లో గల అన్నీ పోలీస్ స్టేషన్లలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా బ్లూ కోల్ట్ సిబ్బంది స్వీయ రక్షణ, నైపుణ్యాల అభివృద్ధి, నిరసనకారుల నిర్వహణ పై శిక్షణ ఇవ్వగా చొప్పదండి పోలీస్ స్టేషన్ మహిళా కానిస్టేబుళ్లు స్వర్ణలత, ప్రియాంక, శ్రీజలు శిక్షణ పూర్తి చేసుకొని ఆదివారం చొప్పదండి పోలీస్ స్టేషన్ లో విధుల్లో చేరారు. వీరికి ఎస్ ఐ నరేష్ రెడ్డి ప్రశంసా పత్రాలు అందంచి అభినందించారు.

# ప్రజలందరూ నిర్భయంగా తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**- చందుర్తి సి ఐ వెంకటేశ్వర్లు - చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా పోలీసుల ఫ్లాగ్ మార్చ్**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు ఈరోజు సాయంత్రం చందుర్తి మండలంలో ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు.**

**సూర్య చందుర్తి**

పంచాయితీ ఎన్నికల సందర్భంగా జరగనున్న పోలింగ్ నకు ప్రజలంతా హాజరై తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునేందుకు అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేసినట్లు ఓటర్స్ తమ ఓటు నిర్భ యంగా వినియోగించు కోవాలి అని సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావర ణంలో ఎన్నికలు జరిగే విధంగా అన్ని విధాల చర్యలుచేపడుతున్నామన్నారు. ప్రజలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకే పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ లను నిర్వహించడం జరుగుతుందన్నారు.మద్యం,నగదు మరియు ఇతర వస్తువుల ద్వారా ఎవరైనా ఓటర్లను ప్రలోభపెడుతున్నట్లు తమ దృష్టికి వస్తే ఎన్నికల నియమావళి ప్రకారం వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరైనా ప్రవరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ ఫ్లాగ్ మార్చ్ లో ఎస్.ఐ లు



జిల్లాల రమేష్, బి, శ్రీనివాస్ లు జుల్లై,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు

**- చొప్పదండి ఎస్ ఐ నరేష్ రెడ్డి**

**సూర్య, చొప్పదండి**

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలు లో ఉందని, కోడ్ ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుం టామని ఎస్ ఐ నరేష్ రెడ్డి అన్నారు.చొప్పదండి మండలం లోని ఆర్నకొండ, రాగంపేట గ్రామాలలో ఆదివారం చొప్పదండి పోలీసులు, కరీంనగర్ సాయుధ పోలీసుల ఆద్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎస్ ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినయోగిం చుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఎవరు కూడా ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించకూడదని, ఎన్నిక లు అయ్యేవరకు 144 సెక్షన్ అమలులో ఉంటోంది కాబట్టి ఎవరు కూడా గుమికుడి ఉండొద్దని తెలిపారు.ఎలక్షన్స్ ప్రశాంత వాతవరణం లో జరిగేటట్టు సహకరించాలి అని కొరారు.




# బీసీల హక్కులు పోరాడి సాధించుకుందాం

**- ఆత్మహత్యలు శరణ్యం కాదు**

**- బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

బీసీల హక్కులు పోరాడి సాధించుకోవాలి గాని, ఆత్మహత్యలు శరణ్యం కాదని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా కన్వీనర్ పంతం రవి అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ సాయిశ్వరా చారికి బిసి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ వద్ద సాయి ఈశ్వరాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ ఈశ్వర చారి బలిదానంతోనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ కోసం బలిదానం చేసిన ఈశ్వరచారి కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘాల నాయకులు పంతం రవి .బొజ్జ కనకయ్య. బుర్ర మల్లేశం,సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



గుంటి వేణు, సోమ నాగరాజు,రజని, సాగర్, శ్రావణపల్లి రాకేష్, గుండ్రేటి రాజు, సబ్బని రాకేష్, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్మరణం భవిష్యత్ తరాలకు మంత్రం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలో కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చందోలి ప్యాక్స్ చైర్మన్ గందె వెంకట మాధవరావు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి గందె వెంకట మాధవరావు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలకు అంబేద్కర్ స్మరణ కార్యక్రమం లాంటివి భవిష్యత్ తరాలకు వారధులు అని అభిప్రాయపడ్డారు. మహనీయుడు భౌతికంగా లేకపోయినా సిద్ధాంతం, ఆశయాలు, లక్ష్యాలు భవిష్యత్ తరాలకు కొనసాగించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు నడుస్తున్న తరుణంలో ధనిక, పేద, కులం, మతం తేడా లేకుండా ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రతి అభ్యర్థి ఓటర్ దగ్గర వెళ్లి ఓటు వేయుటకు కోరుతున్నారు. అంబేద్కర్ భారత పౌరుడైన వయోజనునికి ఓటు హక్కు రాజ్యాంగం బద్ధంగా ఎలాంటి వివక్ష లేకుండా కల్పించారు. అలా తమ పాలకులను ఎన్నుకొనుటకు అవకాశం కల్పించారని తెలిపారు. ఇట్టి కార్యక్రమం నిర్వాహకుడు నల్ల శ్యామ్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు, కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం, కడమండ వెంకటి, దాసండ్ల కమలాకర్, పొనగంటి రాజారత్నం, తదితరులు పాల్గొన్నారు.






# విషాహారం తిని 76గొర్రెలు మృతి

**- తడుక గంగన్న 50 గొర్రెలు దండిక మల్లేశం 26 గొర్రెలు మృతి చెందాయి.**

**సూర్య మల్యాల**

విష హారం తిని దాదాపు 76 పైగా గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని రావన్న పేట గ్రామంలో చోటు చేస ుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు ప్రకారం మల్యాల మండలం లోని రామన్నపేట గ్రామానికి చెందిన తడుక గంగన్న దండిక మల్లేశం గొర్రెల కాపరులు గొర్రెలను నూక పెల్లి గ్రామం శివారులో ఓ రైస్ మిల్ ప్రాంతంలో పొలంలో మేపుతున్నారు ఆ ప్రాంతం లో విషపు ఆహారం తినడం వలన శనివారం రాత్రి తడక గంగన్న 50 గొర్రెలు దండిక 26గొర్రెలు పైగా మృతి చెందినట్లు బాధితులు తెలిపారు దాదాపు తొమ్మిది లక్షల 50 వేలు పైగా నష్టం వాటిల్లినట్టు గొర్రెల కాపరులు తెలిపారు ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



# అక్రమంగా తరలిస్తున్న మధ్యం పట్టివేత

**సూర్య రుద్రంగి**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో నేపథ్యంలో రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని చెక్ పోస్ట్ ఇంచార్జ్ వంశీ, హెడ్ కానిస్టేబుల్ పద్మారావు ఆదివారం పట్టుకొని సీజ్ చేశారు. చెకోపోస్టు ఇంచార్జు వంశీ తెలిపిన వివరాల ప్రకారం రుద్రంగి జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా రుద్రంగి మండల కేంద్రం నుండి దేగావతండా గ్రామానికి చెందిన వ్యక్తి ఎలాంటి అనుమతులు లేకుండా 4వేల విలువ గల మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకొని సీజ్ చేయడం జరిగిందన్నారు.

# ఎస్ఎస్టీ చెక్ పోస్ట్ ను పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

**సూర్య, వేములవాడ**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. వేములవాడ రూరల్ మండలంలోని ఫాజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్ టీ చెక్ పోస్ట్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తనిఖీ చేశారు. రిజిస్టర్లు పరిశీలించి, వాహనాల తనిఖీ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చెక్ పోస్ట్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, వాహనాల తనిఖీలో క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

